శ్రీరస్తు

శ్రీ మద్భగవద్గీత

సప్త శ్లోకీ గీత

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

- శ్రీమద్భగవద్గీత - సప్త శ్లోకీ గీత - భావార్థముతో -

(గీతలోని 700 శ్లోకముల సారము దీనిలో సంగ్రహంగా చెప్పబడినది. కొన్ని వందల సంవత్సరాలుగా సప్తశ్లోకీ గీత కాశ్మీరు పండితులచే నిత్య ప్రార్థనగ పారాయణ చేయబడుతోంది.)

01. కవిం పురాణమ్ అనుశాసితారమ్
అణోరణీయాం సమనుస్మరేద్యః।
సర్వస్య ధాతార మచిన్త్యరూపమ్
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్॥ (అధ్యాయం 8-9)

సర్వజ్ఞుడును - సనాతనుడును - అందరిని శాసించువాడును - అణువు కంటెను సూక్ష్మమైన వాడును - అందరిని పోషించు వాడును - అచింత్య రూపుడును - సూర్యుని వలె నిత్యచేతన ప్రకాశరూపుడును, అజ్ఞానాంధకారమును పారద్రోలువాడును ఐన సచ్చిదానంద ఘనపరమేశ్వరుని స్మరించువాడు పరమాత్మనే చేరును.

02. ఓ మిత్యేకాక్షరం బ్రహ్మ
వ్యాహరన్ మామనుస్మరన్।
యః ప్రయాతి త్యజన్దేహం
స యాతి పరమాం గతిమ్॥ (అధ్యాయం 8-13)

ఎవడు ఇంద్రియములన్నిటిని బాగుగ అరికట్టి మనస్సును హృదయమునందు లెస్సగ స్థాపించి, శిరస్సునందు ప్రాణ వాయువు నుంచి, ఆత్మను గూర్చిన ఏకాగ్ర చింతనము గలవాడై " ఓమ్ " అను ఒక్క అక్షరము ఉచ్ఛరించుచు నన్ను చింతించుచు శరీరము వదలునో అతడు మోక్షము పొందుచున్నాడు.

03. అర్జున ఉవాచ:

స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్య త్యనురజ్యతే చ।
రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసంఘాః॥(అధ్యాయం 11-36)

అర్జునుడు చెప్పెను:

ఓ శ్రీ కృష్ణా! నీ నామగుణ ప్రభావములను కీర్తించుచు లోకము మిగుల సంతోషించు చున్నది. మిక్కిలి ప్రీతి పొందుచున్నది. మిమ్ము జూసి భయగ్రస్తులైన రాక్షసులు నలుదిక్కులకును పారిపోవుచున్నారు. సిద్ధగణముల వారెల్లరును ప్రణమిల్లు చున్నారు.

04. సర్వతః పాణి పాదం తత్
సర్వతోక్షి శిరోముఖమ్।
సర్వతః శ్రుతిమల్లోకే
సర్వమావృత్య తిష్ఠతి॥ (అధ్యాయం 13-13)

ఆ పరమాత్ముని చేతులు, పాదములు, నేత్రములు, చెవులు, శిరస్సులు, ముఖములు సర్వత్ర స్థితములై యున్నవి. అతడు సర్వమును ఆవరించి యున్నాడు.

05. శ్రీ భగవానువాచ:

ఊర్ధ్వమూల మధశ్శాఖం
అశ్వత్థం ప్రాహురవ్యయమ్।
ఛన్దాంసి యస్య పర్ణాని
యస్తం వేద స వేదవిత్॥ (అధ్యాయం 15-1)

శ్రీ భగవానుడు చెప్పెను:

దేనికి వేదములు ఆకులుగా నున్నవో, అట్టి సంసారమను అశ్వత్థ వృక్షమును పైన వేళ్ళుగలదిగను, క్రింది కొమ్మలు గలదిగను, నాశము లేనిదిగను పెద్దలు చెప్పుదురు. దాని నెవడు తెలిసికొనుచున్నాడో, అతడు వేదార్థము నెఱింగినవాడు.

06. సర్వస్య చాహం హృది సన్నివిష్టః
మత్తః స్మృతి ర్జ్ఞాన మపోహనం చ।
వేదైశ్చ సర్వైః అహమేవ వేద్యః
వేదాన్తకృద్వేద విదేవ చాహమ్॥ (అధ్యాయం 15-15)

నేను సమస్త ప్రాణులయొక్క హృదయమందున్నవాడను. నావలననే జ్ఞాపకశక్తి, జ్ఞానము, మఱపు కలుగుచున్నవి. వేదములన్నిటిచేతను తెలియదగినవాడను నేనే అయి వున్నాను. మఱియు వేదము నెఱిగినవాడనుగూడా నేనే అయివున్నాను.


07. మన్మనా భవ మద్భక్తః
మద్యాజీ మాం నమస్కురు।
మామే వైష్యసి సత్యం తే
ప్రతి జానే ప్రియోసిమే॥ (అధ్యాయం 18-65)

నాయందు మనస్సునుంచుము. నాయెడల భక్తి గలిగి యుండుము. నన్నారాధించుము. నాకు నమస్కరింపుము. అట్లు కావించెదవేని నీవు నన్నే పొందగలవు. నీవు నాకిష్టుడవై యున్నావు. కాబట్టి యథార్థముగా ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను.

-- ఇతి సప్తశ్లోకీ గీత సంపూర్ణమ్ --

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)